# సంస్కృతి

## — సిల్వర్

అది ఎండాకాలం. రోహిణికార్తె. తెల్లవారిందో లేదో వడగాడ్పుల విసుర్లు అప్పుడే ప్రారంభమయ్యాయి.

హాలు మధ్య వాలు కుర్చీలో చిటారుగా కూర్చున్నాడు శివరామశాస్త్రి. ఎన్నో భావి జీవితాన్ని క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా తీర్చిదిద్ద వలసిన హైస్కూలు హెడ్‌మాష్టారు అతను. శాస్త్రి కళ్ళల్లో నిప్పులు కురుస్తున్నాయి.

చిన్నపెద్ద ఆఖరికి భార్య శేషమ్మ కూడా దగరకు వచ్చి మాటాడ్డానికి భయపడుతోంది.

రమారమి పదిహేను రోజులనుండి వేధిస్తున్న ఆ యింటి సమస్య ఈనాడు తారస్థాయి నందుకుంది. అందుకే స్కూలుకి శెలవు పంపి అటో ఇటో ఇవ్వాళ తేల్చుకోవాలనుకున్నాడు శాస్త్రి.

రాత్రి పడుకోబోయేముందు గదిలోకి గ్లాసుతో పాలు తెచ్చి అక్కడ స్టూలు మీద పెడుతూ "అమ్మాయి ఆ అబ్బాయిని పెళ్ళాడ డానికి నిశ్చయించుకుందిట!" అన్నప్పుడు అగ్గిలో ఆజ్యం పోసినట్టయి తలమీద పిడుగులు పడినట్టు ఉలించిపోయేడు శాస్త్రి. అయినప్పటికీ తుఫానుముందు ప్రశాంతంలా ఆరాత్రికిక నోరు విప్పలేదు.

లోపల మూల గదిలో శివరామశాస్త్రి తండ్రి

---

**అన్న కోపానికి నవ్వింది అరవింద. నవ్వుతూనే కాస్సేపు అలా వుండి పోయింది. తరతరాలుగా అపశృతులు పలుకుతున్న వీణశృతిబద్ధంగా పలికినట్లుందా నవ్వు. వేళ్ళూనుకు పోయిన విషవృక్షాన్ని గండ్రగొడ్డలితో ఒక్కొక్క వేటు వేస్తున్నట్టుందా నవ్వు. వారికి తేళ్లు ప్రాకినట్టుంది.**

---

వేంకట శాస్త్రిగారు నెమ్మదిగా గొణుక్కుంటున్నట్టు స్తోత్రాలేవో పఠిస్తున్నారు. ఆ ఇంటికి వారం రోజుల క్రితం వచ్చిన శాస్త్రి విధవప్ప చెల్లెలు సుభద్ర తీరిక చేసుకొనివచ్చి అన్నగారి కుర్చీ ప్రక్క నిలబడింది. ఉదయంనుంచి శాస్త్రిలో సహనం అంతకంతకూ దూరం అవుతోంది. తన ఇంట్లోనే ఎదురైన ఈ అసంబద్ధమైన పరిస్థితిని ఎలా తప్పించుకోవాలా అని యోచిస్తున్నాడు.

శేషమ్మ నెమ్మదిగా అక్కడకు వచ్చి కాఫీ గ్లాసు భర్త చేతి కందించింది. దాని నందుకొని స్టూలుమీద పెట్టేశాడు శాస్త్రి రుసరుసలాడుతూ.

"అ త్రాష్టం లేచిందా?" రమారమి అరిచినట్టుగా ప్రశ్నించాడు శాస్త్రి.

గుండె దడదడలాడుతుండగా గొంతు దిటవు చేసుకుంటూ "లేచింది కాస్సేపట్లో నెమ్మదిగా అడగొచ్చు. గట్టిగా గొడవ చేస్తే వీధిలో పడేది మనమే!" అనాలుగు ముక్కలు అనేసి అక్కడినుంచి వెళ్ళిపోబోయింది శేషమ్మ.

కాని ఆడపడుచు ఊరుకోలేదు.

"ఏమిటి నెమ్మదిగా అడిగేది? ఈ వంశ ప్రతిష్టనంతా మంటగలిపేస్తుంటేను. వలుగుల్లో ఇహ అన్నయ్య తలదించుకు తిరగాల్సిందేగా అసలు ఆడపిల్ల దాని ఇష్టాఇష్టా లేవిటట? ఈ చదువులు నేర్పేవి ఇవన్నమాట! మంచి సంబడమే! అయినా నువ్వేం చేస్తున్నట్లు? ఆడపిల్లని అదుపులో పెట్టుకొనేది తల్లికదా అలుసిచ్చి నెత్తికెక్కించుకుంటే ఇలాగే తగలడుతుంది కొంప" అని సాగదీసింది.

ఆడబిడ్డ విసుర్లకి తలదించుకుంది శేషమ్మ. అంత కంటే ఏం చేస్తుంది గనక తాను? మౌనంగా లోపలికి వెళ్ళిపోయింది.

క్షణక్షణానికి ఎండ వేడిమి పెరుగుతున్నట్టు ఆయింట్లో వాతావరణంకూడా వేడికాజొచ్చింది.

కాస్సేపటికి అందరూ హాల్లోకి పిలిపించబడ్డారు.

మొదటగా విసనకర్రతో విసురుకుంటూ వచ్చి అక్కడ పరిచిన చాపమీద కూలబడ్డారు వేంకట శాస్త్రిగారు. ఆయన ఎప్పుడోగాని మూలగదిలోంచి బయటకురారు. ఆయనే ఆ యింటికి మిగిలిన పెద్దదిక్కు. ఎనభై అయిదేళ్ళపైబడినా ఆయనగారి ఆరోగ్యంలో ఇంత వరకూ లోపంరాలేదు. పెద్ద కొడుకు రామం వచ్చి గోడవారగా నిలబడాడు. రెండో కొడుకు రవివచ్చి తాత ప్రక్కచోటు చేసుకున్నాడు. అన్నీ సర్దుకొని శేషమ్మకూడావచ్చి పెద్ద కొడుకు రామం ప్రక్కగా నిలబడింది.

ఆఖరిగా అరవిందకూడా మెల్లిగావచ్చి తాత కూర్చున్న చాపమీదే మరోమూలగాకూర్చుంది.

వరస వరస కాన్పులలో రామంకి రవికి మధ్య పుట్టింది అరవింద. ఆ తర్వాత మరి సంతానం కలగలేదు శేషమ్మకి. అరవింద బి.యే. చదివి బి.యిడి ట్రైనింగ్‌లో వుంది ప్రస్తుతం

బయట రామరాసు ఎండి ఉడుకెత్తిస్తోంది.

"అందరూ ఏ కోసమే తలలు పట్టుక్కూర్చున్నారే అమ్మా!" అరవిందకేసి చూస్తూ ప్రారంభించింది శాస్త్రి విధవచెల్లెలు సుభద్ర గొంతులో సాధ్యమైనంత దెప్పిపోటు జొప్పిస్తూ.

"ఎందుకత్తా!" నెమ్మదిగా అంది అరవింద అత్తకేసి నవ్వుతూ చూస్తూ.

ఏమీ ఎరగనట్టు-ఆ సమస్యని ఇలాతీసి అలా పారేసినట్టుగా అంటున్న అరవిందని చూసి మండిపోయింది సుభద్రకి.

"ఎందుకా? ఎందుకో మీ నాన్న నడుగు చెప్తాడు" అని అన్నకేసి చూసింది సుభద్ర ముఖం చిట్లించుకుంటూ.

శాస్త్రి రెచ్చిపోయాడు "ఆశని ముండని ఎందుకడుగుతావు సుభద్రా! మనం తలలు బద్దలు కొట్టుకుంటే దానికేం? అందరం కట్ట కట్టుకొని గంగలో మునిగితే దానికేం? ఇదిగో ఈ ముదనష్టపుదాని కడుపునపుట్టి నా ఇంటికి పట్టిన పీడ అది. నాకూ నా వంశానికి ఈ గౌరవానికి తలవంపులుతెచ్చి నలుగుర్లో నన్ను నవ్వులపాలు చేయడానికి బతికుండగానే నన్ను చంపుకు తినడానికి ఈ ఇంట్లో అవతరించిన రాక్షసి"

అరవింద మౌనంగా వుండిపోయింది. సూర్యుడు బ్రహ్మాండంగా విస్సులు కురిపిస్తున్నాడు.

వేంకటశాస్త్రిగారు కాస్సేపు విసుక్కోవడం ఆపుచేశారు. ఒకసారి అరవింద వంక చూసి కొడుకుని వారించారు. "నువ్వుండరా!" అని, అరవిందను "ఏమిటమ్మా ఇదంతా" అని అడిగారు.

"ఏమిటి తాతయ్యా! సంగతి చెప్పకుండా అందరూ నన్నే అంటే నేనేం చెప్పను?"



అన్నయ్య మాటలతో తలొంచుకు కూర్చుంటే ఎడాపెడా నాలుగు చీవాట్లు వేద్దామనుకున్న సుభద్ర అరవింద గడుసుతనానికి నివ్వెరపోయింది.

"అది కాదమ్మా! నువ్వు ఎవరో పరాయి మనిషితో షికార్లు, సినిమాలు తిరుగుతున్నావని"

"నేను అమ్మకు చెబితే–అమ్మ మీకు చెబితే తెలిసింది. అయితే అతన్ని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నట్టు కూడా అమ్మతో చెప్పాగా దీనికింత రాద్ధాంతమెందుకు?" అని మెల్లిగా చెప్పింది అరవింద.

కొరడా పుచ్చుకుని చెళ్ళున కొట్టినట్లయింది. శాస్త్రికి. చెల్లెలి ధోరణికి రామంకూడా ఆశ్చర్యపోయాడు. మూతి మూడువంకర్లు తిప్పుకుంది సుభద్ర, అరవింద అరిందాతనానికి.

"ఏమిటమ్మా! తిరుగుళ్ళూ, పెళ్ళిళ్ళూ–అంతా మీ ఇష్టమేనా? తక్కిన పెద్దలంటూ కొందరు వున్నారుగా–వారి సంగతేమిటిమరి?" వేంకటశాస్త్రిగారు ప్రశ్నించారు.

"మీకు కష్టమనిపించినా కొన్ని విషయాలు చెప్పక తప్పటంలేదు తాతయ్యా! ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోవడానికీ, వ్యక్తిత్వపు విలువలు గ్రహించడానికీ కలిసి సంచరించడాన్ని 'తిరుగుళ్ళు' అని మీరు పేరు పెట్టారు. ఇక కష్టమో, సుఖమో జీవితాంతం అనుభవించాల్సింది నేను. కాబట్టి మరి పెళ్ళి తప్పక నా స్వవిషయమే అవుతుంది. దాంట్లో ఎవరి ప్రమేయానికీ తావులేదు" స్పష్టం చేసింది అరవింద

అరవిందను ఆ క్షణాన్నే పీకపిసికి బావిలో తొయ్యాలన్నంత కోపం వచ్చింది శాస్త్రికి. కానీ కాలకూట విషంలా గొంతులో దాచుకున్నాడు కోపాన్ని.

"అతను హరిజనుడటకదా?" రామం సందేహం వెలిబుచ్చాడు.

బుగ్గలు నొక్కుకుంది సుభద్ర. శేషమ్మ కళ్ళల్లో నీళ్ళు నిండాయి. బయట సూర్యుడిలాగే శాస్త్రి కళ్ళల్లో చండనిప్పులు...అయోమయంగా చూస్తున్నాడు రవి అక్క అరవింద ముఖాన్ని.

"అంటే....?" అని అడిగింది అరవింద రామాన్ని.

"తెలియదా? తెలియనట్టు నటిస్తున్నావా? లేక అతి తెలివి ప్రదర్శిస్తున్నావా?" రామానికి చెల్లెలి కవ్వింపుకి కోపం వచ్చింది.

సనాతన ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు జీర్ణించుకుపోయిన యిల్లు అది. అనాచారం జరిగితే నిప్పుల్లో చేతులు కడుక్కొనే వ్యవహారం ఆ యింటిది. కాని ....ఇప్పుడు చంద్రునిలో మచ్చలా అరవింద.

అన్న కోపానికి నవ్వింది అరవింద నవ్వుతూనే కొన్సేపు అలా వుండిపోయింది. తరాతరాలుగా అపశృతులు పలుకుతున్న వీణ శృతి బద్ధంగా పలికినట్టుందా నవ్వు. వేళ్ళూనుకుపోయిన విషవృక్షాన్ని గండ్రగొడలితో ఒక్కొక్క వేటు వేస్తున్నట్టుందా నవ్వు.

కాని–ఆ నవ్వు అక్కడున్నవారికి ఒంటి మీద తేళ్ళు జెర్రులూ ప్రాకినట్టు మాత్రమే వుంది.

"నాకు తెలియదనికాదు. మీకు తెలుసో లేదో అని. చదువుకున్న, మీకు సంస్కారమెంత అబ్బిందో అని. మతం అంటారు కులం అంటారు. అంతేకాని–అంతకంటే ఏదో విలువైనది మనిషిని సదా పరిరక్షించేది గుణం అని మాత్రం గ్రహించరు. కాని అది అన్నిచోట్ల మతంలాగా, కులంలాగా తేలిగ్గా దొరికేది కాదనికూడా తెలుసుకోలేరు. మీకు కావాల్సింది మతం, కులమేగా–నాకుమటుకు అవి వద్దు. నాకు కావాల్సింది గుణం అది వున్నవాడు నిరంజనరావు. అతని మతంతోనూ, కులంతోనూ నాకు పనిలేదు. నా ఆత్మసాక్షిగా నేను అతన్నే కోరుకుంటున్నాను. దానికి మీ అంగీకారంకూడా వుంటే సంతోషం. లేకపోయినా పరవాలేదు. నాదారిలో నేను వెడతాను" అని చెప్పి మరిక మాట్లాడవల్సిందేమీ లేదన్నట్లు మౌనంగా లోనికి వెళ్ళిపోయింది అరవింద.



తప్పు?

అది తెలుగు క్లాసు.

మాస్టారు వ్యాకరణం చెబుతున్నారు.

"తల్లిదండ్రులు .... విడదీయరా" అన్నారు గోపీని.

"తప్పు మాస్టారూ .... చాలా పాపం ..." అన్నాడు గోపీ.

–ఎ. కొండలరావు (పార్వతీపురం)

ఖిన్నులైపోయారందరూ.

ఇంటిపరువు తీయడానికి ఈ కొంపలో పుట్టిన ముదనష్టపు ముండ అనుకుంది వాళ్ళత్త సుభద్ర. చిన్నకూతురు కోరి కష్టాల్ని తెచ్చిపెట్టుకొంటోంది అని పైటచెరగుతో గుడ్లొత్తుకోసాగింది శేషమ్మ. చెల్లెలు చెప్పిందేమిటో అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు రామం. అక్క చెప్పిందే కరెక్ట్ అన్న నిర్ణయానికొచ్చేశాడు రవి.

ఎనభై అయిదేళ్ళ ముసలాయన వేంకటశాస్త్రిగారు మటుకు చలించలేదు. పరిస్థితిని అర్థం చేసుకున్నారాయన. కర్తవ్యం తోచక తనవంక చూస్తున్న కొడుకు శివరామశాస్త్రిని ఊరడింపుగా చూస్తూ తనవెంట రమ్మని మూలగదిలోకి వెంటబెట్టుకు వెళ్ళారు వేంకటశాస్త్రిగారు. శాస్త్రి మౌనంగా తండ్రిని అనుసరించాడు





పవర్

ఎలక్ట్రిసిటీ సరఫరా ఆగిపోవడంతో ఒక వారపత్రిక ప్రచురణ మధ్యలోనే ఆగిపోయింది. ఆ పత్రికా కార్యాలయానికి వచ్చిన ఎడిటర్ గారి మిత్రుడు ఈ కింది విధంగా చమత్కరించాడు.

"పాపం! పత్రిక సమయానికి మా ర్కెట్లో రిలీజ్ చేయడానికి మీకు 'పవర్' లేకుండా పోయింది."

—కృష్ణ (హైదరాబాద్)

పట్టణానికి నడిబొడ్డునవున్న ఆ కళ్యాణ మండపం కరెంటుదీపపు తోరణాలతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. సుస్వాగతంబోర్డు ఆహూతులందర్నీ ఆహ్వానిస్తోంది.

బయట గేటుదగ్గర రవివచ్చిన వారిని విష్ చేస్తూ సాదరంగా లోపలికి పంపిస్తున్నాడు. లోపల శాస్త్రి, రామం కలిసి వచ్చిన వారికి ఏర్పాట్లు చూస్తున్నారు. వారికి సహాయపడుతూ కావల్సినవి అందిస్తున్నారు శాస్త్రి పుత్రులలో కొందరు.

కళ్యాణ మంటపానికి మధ్యగా వేదికలా అమర్చారు. తెల్లటి దుప్పటి పర్చిన టేబిల్ మధ్య సువాసనలు వెదజల్లుతూ అగరువత్తులు వెలుగుతున్నాయి. పైనుండి తోరణాలుగా వ్రేలాడుతున్న మల్లెమాలలు వేదికకు అందం తెచ్చిపెడుతున్నాయి. వేదిక దిగువగా వరుసల్లో కుర్చీలు వేసారు. వచ్చిన అతిథులు ఒక్కొక్కరే ఆ కుర్చీల్లో ఆసీనులవుతున్నారు. వచ్చినవారిని శాస్త్రి సాదరంగా పలకరిస్తూ ఆహ్వానిస్తున్నారు. వచ్చిన వారందరికీ రామం కూల్ డ్రింక్స్ అందిస్తున్నాడు. అక్కడ పెళ్ళి వాతావరణం వింతగా కనిపిస్తోంది.

అరవింద వెడ్స్ నిరంజనరావు అన్నబోర్డు వేదిక ఎదురుగా ఒకప్రక్క దీపపు తోరణంలో వెలుగుతోంది.

రవి వచ్చి తండ్రి చెవిలో ఎమ్మెల్యేగారూ, డి.యి.వో గారు వస్తేశారని చెప్పాడు. వారి కోసమే ఎదురుచూస్తున్న శాస్త్రి గబగబా గేటు వద్దకు వెళ్ళాడు.

కారులోంచి దిగిన వారిద్దరితోనూ శాస్త్రి నవ్వుతూ కరచాలనంచేసి వేదిక వద్దకు తోడ్కొనివచ్చి వేదికమీద ఉన్న కుర్చీలో వారిని కూర్చోవలసిందిగా కోరాడు. వారు కూర్చున్న తర్వాత రామాన్ని పిలిచి అరవింద నిరంజనరావులను తీసుకురమ్మని పురమాయించి, మైక్ ముందుకొచ్చి నిలబడి.

"డియర్ ఫ్రెండ్స్ అండ్ గెస్ట్స్- మీరు నా ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు-మీ సమక్షంలో నా కుమార్తె అరవింద వివాహం జరుపుతున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. అందుకే ప్రత్యేకంగా ఎమ్మెల్యేగార్ని, డి.యి.వోగార్ని అర్థించి ఈ కార్యక్రమాన్ని జరిపించవల్సిందిగా కోరాను. వారు దయతో అంగీకరించినందుకు నా కృతజ్ఞతలు. తరువాత ఈ వివాహ కార్యక్రమాన్ని వారిచేతులమీదుగా కొనసాగించవల్సిందిగా కోరుతున్నాను" అని ముగించాడు.

స్టేజీ కుడి ప్రక్కగా రెండు కుర్చీలు వేసారు. రామం పెళ్ళికొడుకు నిరంజనరావుని వెంటబెట్టుకొచ్చి ఒక కుర్చీలో కూర్చోబెట్టాడు అలాగే రవి అరవిందను నెమ్మదిగా తీసుకొచ్చి నిరంజనరావు ప్రక్కకుర్చీలో కూర్చోబెట్టాడు.


అరవింద ముఖం సంతోషంతో తృప్తిగా వెలిగిపోతోంది. తాను అనుకున్నట్టు నిరంజనరావుని చేసుకుంటున్నందుకు పులకించిపోతోంది. కాని తనకి ఆశ్చర్యం కలిగించిన విషయం, నమ్మశక్యంకాని విషయము తనతండ్రి తమ వివాహానికి ఒప్పుకోవడమూ, ఇలా దగ్గరుండి వివాహం జరిపించడమూ. కలలోకూడా ఊహించనిది.

మొదట ఎమ్మెల్యే చిదంబరంగారులేచి మైక్ ముందుకొచ్చి నిలబడి అందరివంకా సాభిప్రాయంగా చూసి ఒక చిరునవ్వునవ్వారు. "ఇది రాజకీయ ఉపన్యాసంకాదు. వివాహ ఉపన్యాసం. మరో రకంగా చెప్పాలంటే సాంఘిక ఉపన్యాసం. రాకెట్ యుగంలో మన స్వర్ణమనం ఇంకా పూర్వాచారాలు పూర్తిగా విడిచిపెట్టడంలేదు. పూర్తిగా విడిచిపెట్టాలనటంలే నా ఉద్దేశం నిష్టానియమాలు వదిలిపెట్టమనికాదు. శ్రేయో సంఘ వ్యవస్థకు అడ్డుగోడలుగావున్న మత కులవ్యవస్థలు విడిచిపెట్టమని ఇది ఏ ఒక్కరి ఇద్దరిఇళ్లో కాకుండా ఒక్కొక్కరుగా ఒకరివెంట ఒకరుగా ఆచరిస్తూ పోవాల్సిన విప్లవం. సాంఘిక విప్లవం. శాస్త్రి గారిలాంటి సంస్కర్తలు ఒకరికి పదిమందిగా, పదిమందికి వేయిమందిగా మారగలిగినప్పుడు మన సమాజం సాంఘికంగా ఉన్నత శిఖరాల నందుకొని మరో స్వర్ణయుగం అవతరిస్తుందనడంలో సందేహంలేదు" అతిథుల చప్పట్లతో ఉపన్యాసం ముగించి రవి అందించిన కూల్ డ్రింక్ పుచ్చుకున్నారు చిదంబరంగారు.

డి. యి వో సుదర్శనరావుగారు మైక్ ముందుకొచ్చారు.

"మతం నేర్పేది మూఢ ఆచారమైతే కులం నేర్పేది ఒక ప్రత్యేకతత్వం అయితే డి. యి. వోగా నేను చెప్పేది చదువు నేర్పేది సంస్కారం. ఆ సంస్కారం పరిపూర్ణంగా మూర్తీభవించిన శ్రీ శాస్త్రి సంస్కర్త. అందుకు ఈ కులాంతర వివాహమే నిదర్శనం. సంస్కారవంతులు కుల మత తత్వాలకు విశ్వాసాలకు అతీతులు. అందుకు అరవింద నిరంజనరావులే ఉదా

ఊహ
శ్రీచంద్ర.



హరణ. చదువు నేర్పిన సంస్కారంతో ఒకరి నొకరు అర్థంచేసుకొని నూతన పద్ధతిలో వివాహం జరిపించుకుంటున్న ఈ నవ దంపతులు భావియువ జీవితానికి ఒక ఆదర్శం! ఒక ఉద్దీపన! ఒక పునాది సంస్కర్తలకు ఎదురు కాబోయే సాధక బాధకాలు వుండవచ్చుగాక! కాని అవి తామరాకుమీద నీటిబొట్లులా ఉండి పోయేవి కావు. ఈ నాటి సమాజం ఇటువంటి సంస్కారణలతో పరిథవిల్లి-అనేకమంది మన శాస్త్రిగారిలా సంస్కర్తలుగా పరిణతి చెందాలని ఆశిస్తున్నాను" అని ముగించారు సుధర్మన రావుగారు.

తరువాత ఆయనే "ఇప్పుడు జడ్.పి. హైస్కూలు హెడ్‌మాష్టారు రాఘవరావుగారు వారి సతీమణి కలిసి కాబోయే కొత్త దంపతులచే ఇక్కడ వ్రాయించి వుంచిన ప్రకారం ప్రమాణాలు చేయిస్తారు. కాబట్టి వారిని వేదిక మీదకు రావాల్సిందిగా కోరుతున్నాను" అని పిలిచారు.

అరవింద నిరంజనరావులు ప్రమాణాలు చేశారు. దండలు మార్చుకున్నారు. వచ్చిన గెస్టులందరూ సంతోషంగా చప్పట్లు కొట్టారు. ఆమె ఆశించినట్టు, శాస్త్రి అనుకున్నట్టు అరవింద వివాహం జరిగిపోయింది.

కళ్యాణమండపం వారి భోజన హాలులో వచ్చిన అతిధులకు డిన్నర్ ఏర్పాటయింది. ఆ కార్యక్రమాన్నికూడా విజయవంతంగా ముగించాడు శాస్త్రి.

ఎమ్మెల్యేగారు, డి.యి.వోగారు కొత్త జంటని ఆశీర్వదించి శాస్త్రి దగ్గర శలవు తీసుకొని వెళ్ళిపోయారు.

ఆ తర్వాత అతిధులు ఒక్కొక్కరే కలిసి నూతన వధూవరులకు శుభాకాంక్షలు, శాస్త్రికి అభినందనలు తెలియజేశారు. శాస్త్రి వాళ్ళందరికీ కృతజ్ఞతలు వెల్లడిచేస్తూ వీడ్కోలు చెప్పి పంపించాడు.

అంతా పూర్తయ్యేసరికి రాత్రి పన్నెండు దాటింది.

తన కుటుంబ సభ్యులను ఒక ప్రక్కకు పిల్చాడు శాస్త్రి–అందరూ వచ్చింతర్వాత, రెండు రోజులుగా అద్దెకు తీసుకున్న కారులో వారిని ఇంటికి పంపించేశాడు. శేషమ్మ సందేహపడుతూ అడిగిందానికి ప్రతిగా గుర్లురిమి చూశాడు. శేషమ్మ మరేమీ మాట్లాడకుండా కారులో కూర్చుంది.

అందర్నీ పంపింతర్వాత అరవింద–నిరంజనరావులు కూర్చున్న గదిలోకి వచ్చాడు శాస్త్రి.

పెళ్ళి బట్టల్లో వాళ్ళు చూడముచ్చటగా వున్నారు. అరవింద పెళ్ళినాటి సహజసిగ్గు దొంతిర్లలో నలిగిపోతూవుంది. వారిద్దర్నీ అలా చూడగానే శాస్త్రికి అప్పటి వరకూ గుండెల్లో దాచుకున్న అగ్నిపర్వతం ఒక్కసారి బద్దలయింది.

"చూడబ్బాయ్! మీ పెళ్ళి అందరి సమక్షంలోనూ జరిగింది. ఇకమీదట అరవింద

నా కూతురు కాదు. ఎప్పుడయితే ఇది నీ భార్య అయిందో అప్పుడే నా కూతురు చచ్చిపోయినట్టు భావించాను. అరవింద బాధ్యత ఇప్పుడు నాకేమీ లేదు. మీరిద్దరూ కట్టకట్టుకొని ఒకరిమీద ఒకరికున్న ప్రేమలతో, ఆదిర్శాలతో, సంస్కారాలతో ఏ గంగిలో దూకినా



పరీక్ష

"నువ్వు ఇక్కడే కూర్చో. డాక్టర్ నన్ను పరీక్ష చేస్తారు." తనతో బాటు డాక్టర్ దగ్గరకు వచ్చిన ఏడేళ్ళ మనమరాలికి చెప్పి డాక్టర్ రూమ్‌లోకి వెళ్ళారు రామారావుగారు.

రామారావుగారు బయటకు రాగానే ఉత్సాహంగా అడిగింది మనమరాలు.

"తాతయ్యా పరీక్ష అయిందా? ఎన్ని మార్కులు వచ్చాయి?"

—కిషన (హైదరాబాద్)

మీ ఇష్టం....ఇది నిన్ను పట్టుపట్టి పెళ్ళిచేసుకుంటాను అన్నప్పుడే ఇంట్లోంచి లేచిపోతాను అన్న అర్థం వుంది. ఆలా గనుక అది చేస్తే నా పరువూ, ప్రతిష్టా, మర్యాదా, ఆచారం, కులం అంతా భ్రష్టు అయిపోతుంది— అందుకే ..నీతో ఇది లేచిపోయిందని అనిపించుకోవడంకంటే...సంస్కారవంతంగా మీ పెళ్ళి చేశానని అనిపించుకోవడం మేలు.... కాబట్టి...."

అరవిందకు కళ్ళు తిరుగుతున్నాయి.

"ఇకమీదట మీరు ఎప్పుడూ నా ఇంటికి రావాల్సిన పనిలేదు. జన్మలో మీ ముఖం...."

"ఆపండి!" ఉరుము ఉరిమినట్టు అరిచింది అరవింద. ఇంకేమీ ఆమె వినదల్చుకోలేదు. క్రోధంతో వణికిపోతోంది. నిరంజనరావు ప్రశాంతంగా ఆమె వీపుమీద చెయ్యివేసి నిమిరాడు.

ఇక అక్కడ నిలబడలేదు శాస్త్రి—గబగబా కళ్యాణ మండపం గేటువేపు అడుగులేసి వెళ్ళిపోయాడు.

అరవింద కాస్సేపటికి తేరుకుంది. అయిదు నిమిషాల తర్వాత అరవింద నిరంజనరావులు ఒకరి మొఖం ఒకరు చూసుకొని మృదువుగా నవ్వుకున్నారు. అంతవరకూ ఏమీ జరగలేదన్నట్లుగా ఒకరి చెయ్యి ఒకరు పెనచేసుకొని నెమ్మదిగా కళ్యాణమండపం బయటకొచ్చారు.

❋

